ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
మంగళవారం 20-05-2025 పేజీలు : 10

## రైతులకు నాణ్యమైన కరెంటు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- లో వోల్టేజ్ నివారణ కోసమే సబ్ స్టేషన్ ల ఏర్పాటు
- రైతులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే ప్రభుత్వ లక్ష్యం.-జగన్నాథ పెళ్లి గ్రామంలో
- 2 కోట్ల90 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 33/11 సబ్స్టేషన్ పనులకు భూమి పూజ
-సబ్ స్టేషన్ పనులకు భూమి పూజ చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి



4


# కమలహాసన్ అనుమతి లేనిదే... దరఖాస్తు దర్వాజ దాటదా

- పాయింట్ ఫైవ్ లేనిదే ఫైల్ ముట్టడట
- అయన అమాయకత్వమే ఈయనకు బలమా
- బహిరంగంగా ఏద్దేవా చేయడం కమలహాసన్ కీ సొంతం
- రోజు వారి లెక్కలు... సాయంత్రం అప్పగింత
- హాసన్ తలుచుకుంటే కానిదేముంది

7 లో..

నర్సంపేట,మే19,ప్రజాజ్యోతి:

పట్టణ కేంద్రంలో ఉన్న ఒక కార్యాల యంలో కమలహాసన్ కార్యక్రమాలు ఎక్కువ కావడం కారణంగా అనుమతి లేనిదే దరఖాస్తులు కార్యాలయ దర్వాజ దాట ను అంటున్నాయి. అయన పై అధికారి అమాయకత్వం ఎం తెలియదనే గిరి గీసుకుని తన హవాను కొనసాగి స్తున్నాడు. దర్జాగా దళారులని ఏర్పాటు చేసుకొని దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా నడిపిస్తున్నాడు. దస్తావేజు లేకరులే దళారులుగా మారి కమలహాసన్ కీ అన్ని విధాలా సహాయాలు చేస్తూ తమ పనిని ఒక రేటుగా నిర్ణయించుకుని అందించి దరఖాస్తులు మార్పిడి చేస్తున్నారు. ఏ మాత్రం తగ్గకుండా తాను నిర్ణయించుకున్న రేటు రాబట్టడంలో హాసన్ దిట్ట.కార్యాలయం తెలిపిన వివరాల ప్రకారం 2 నుండి 5 శాతం వరకు ఉంటుందని వినికిడి.






## కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పుష్కర స్నానం

భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 19 (ప్రజాజ్యోతి):

కాళేశ్వరంలోనీ త్రివేణి సంగమం లో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దంపతులు సోమవారం రోజునపుష్కర స్నానమాచరించి ముక్తేశ్వరుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సంజయ్ కుమార్ మాట్లాడుతూకుంభమేళా లో 50 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిధ్యమిచ్చామని తెలిపారు.

మిగతా 2లో...

## ధాన్యంకొనుగోలు వేగం పెంచాలి

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- రైస్ మిల్లర్లతో నర్సంపేట ధాన్యం

కొనుగోలుపై సమీక్ష:జిల్లా కలెక్టర్ సత్య శారద

6 లో..



## జిలుగుల సబ్సిడీ ని తుంగలో తొక్కిన రాష్ట్ర ప్రభుత్వం

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి**

**వర్ధన్నపేట, మే 19 (ప్రజా జ్యోతి):** రైతులు భూసారం పెంచుకోవడం కోసం అందించే పచ్చి రొట్టె విత్తనాలను గత సంవత్సరం 30 కిలోల బ్యాగును 1200 రూపాయలు అందించిన ప్రభుత్వం. ఇప్పుడు 2130 రూపాయలకు అందిస్తూ 50 శాతం సబ్సిడీ అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం ఏ రకంగా సమంజసం అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని వ్యవసాయ శాఖ మంత్రిని ప్రశ్నించారు. గత సంవత్సరం అందిన ధర కంటే రెండు రెట్లు ధర పెంచి వాటిని రైతులకు అందిస్తూ సబ్సిడీ కింద జీలుగు విత్తనాలు అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏ విధంగా సహాయం చేస్తుందో చెప్పాలని అడిగారు. రైతులను మోసం చేస్తూ సబ్సిడీ అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ ఉన్నదరను పెంచి దాన్ని సబ్సిడీ కింద అందిస్తున్నామని కంపెనీలకు లాభం చేయడం వల్ల మంత్రులు కమిషన్లు తీసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమైందని మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఇటీవల ఓ మంత్రి మాట్లాడుతూ... కమిషన్ తీసుకొనే మా మంత్రులు ఫైల్ మీద సంతకం చేస్తారని నేను మాత్రం తీసుకోనని బాహాటంగా చెప్పిన విషయం రాష్ట్ర ప్రజలందరూ గమనించారు. ఇప్పుడు వ్యవసాయ శాఖ మంత్రి ముఖ్యమంత్రి కమిషన్లు తీసుకొని జీలుగు విత్తనాల మీద ధర పెంచి కమిషన్ తీసుకుంటున్నారా. రైతులను ఆదుకోవడం పోయి నష్టపరచడమే ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తుందని ఇప్పటికైనా రైతుల బాధలను పట్టించుకోని రైతులకు లాభం చేకూరే విధంగా ప్రభుత్వం పని చేయాలని లేదంటే రైతుల తరపున భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు.




## జిన్న లచ్చన్న త్వరగా కోలుకోవాలి

**- డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్**

**మరిపెడ,మే19(ప్రజాజ్యోతి):**గత నెల తొమ్మిదో తారీఖున రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ జర్నలిస్ట్ జిన్న లచ్చన్న ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి (డీపీఆర్ఓ)రాజేంద్రప్రసాద్ ఆకాంక్షించారు.మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో సోమవారం లచ్చయ్యను ఆయన పరామర్శించారు.ఆయన వెంట పెద్దపల్లి జిల్లా తెలంగాణ సంస్కృతి సారథి జిన్న రమాదేవి, జర్నలిస్టు చింత వెంకన్న, తదితరులు ఉన్నారు.



## మార్కెట్ల చట్టసవరణ తిరస్కరించండి

**తొర్రూరు, మే 19 ( ప్రజా జ్యోతి ):**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విడుదల చేసిన వ్యవసాయ మార్కెట్ల చట్ట సవరణ ముసాయిదాను భారత రైతాంగం తిరస్కరించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. డివిజన్ కేంద్రమైన తొర్రూర్ లో సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్కేయం)కరపత్రం నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు తన పండించిన పంటకు చట్టం తేవడంలో నరేంద్ర మోడీ సర్కార్ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. రైతు తన పండించిన పంటలకు మార్కెట్లో అమ్ముకోవడానికి ఉన్న వ్యవస్థను మార్చి అదానీ,అంబానీ లాంటి కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ధర నిర్ణయంలో గాని, తూకాలలో జరిగే అక్రమాలను గాని, పండించిన పంటకు డబ్బులు కొనుగోలుదారు ఇవ్వకుంటే అడిగే హక్కు లేకుండా చట్ట సవరణ ముసాయిదా ఉందని ఆరోపించారు. ఇప్పటికే పుటేడు కష్టాలలో దినదిన గండంగా బతుకుతున్న రైతాంగం ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను అమ్ముకోవడానికి అనేక కష్టాలు పడుతూ అక్కడ రైతులకు నిలువ దోపిడి తప్పదా అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సమస్యల పరిష్కారానికి ఈనెల 20న నిరసన ప్రదర్శనలు, జూన్ 9న గ్రామీణ భారత్ బంద్ లు జయప్రదం చేయాలని వీరన్న పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాల్ మాస్ లాంటి డివిజన్ నాయకులు ఊడుగుల రాములు, జక్కుల యాకయ్య ,గద్దల వెంకటయ్య, గజ్జి యాకయ్య ,దొడ్డ కేశవులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య సమ్మయ్య**



**ఖానాపురం మే 19 ( ప్రజా జ్యోతి ):**

ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో ని పార్టీ కార్యలయంలో సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. **ఈసందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యసమ్మయ్య మాట్లాడుతూ** కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కులవ్యవస్థను నిరసించిన సుందరయ్య అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడని కొనియాడారు. సహచరులు పుచ్చలపల్లి సుందరయ్యను "కామ్రేడ్ పి.ఎస్." అని పిలిచే వారని అన్నారు. సుందరయ్య మార్క్సిస్ట్ పార్టీ నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. సుందరయ్య భార్య కూడా సీపీఐ–ఎంలోని ముఖ్య నాయకురాలు. తెలంగాణ ప్రజల పోరాటం – దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు గొప్ప కమ్యూనిస్టు నాయకుడు అన్నారు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్లి ఆదర్శ కమ్యూనిస్ట్ పార్టీ నేతగా మన్ననలు పొందాడు. నిజాం పాలన కాలంలో సాగిన తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం ఒక ముఖ్యమైన ఘట్టం. ఆ పోరాటానికి నాయకత్వం వహించిన వాళ్లు లో ముఖ్యులు సుందరయ్య. ఆ పోరాటం చివరి దశలో 1948 నుండి1952 వరకు సుందరయ్య అజ్ఞాతంలో గడిపాడు. భూస్వామి విధానాలకు వ్యతిరేకంగా జాగిరిదారులకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన కమ్యూనిస్టు ఉద్యమ నేత అని అన్నారు. ఆ పోరాటంలో 10 లక్షల ఎకరాలు పేదలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు పేదల ఆకలి తీర్చేందుకు అంబలి కేంద్రాలను ఏర్పాటు చేశారని అన్నారు. పేదల నిత్యవసర అవసరాలు తీర్చేందుకు పట్టణం నుండి తన సైకిల్ పై నిత్యవసర వస్తువులు తెచ్చి గ్రామంలో పేదలకు పంపిణీ చేసేవారు అన్నారు. పేదల కోసం ఆసుపత్రి ఏర్పాటు చేశారని, యువకుల కోసం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారన్నారు. 1930 లోనే సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి కుల వివక్షత వ్యతిరేకంగా పోరాడారన్నారు, ప్రజల భాగస్వామ్యంతో బందరు కాల్వ పూడిక తీసి రైతులకు మేలు చేశారన్నారు. ఆనాడే కూలి సంఘం,కర్షక సంఘం, కార్మిక సంఘాలను స్థాపించారని గుర్తు చేశారు. చివరి శ్వాస వరకు అను నిత్యం పేదప్రజల కోసం పోరాడిన సుందరయ్య పోరాట స్ఫూర్తిని పునికిపుచ్చుకొని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ముంజల రమేష్ కుదురుపాక రాములు చింతకింది తిరుపతి మద్ది అశోక్ కొత్తపల్లి రాజేందర్ మన్నూరి సుధాకర్ చింతకింది శోభన్ గంట జగన్ శ్రీ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జాతీయ రహదారికి ఇరువైపులా బెల్ట్ షాపులు

**-మేడారం జాతరను తలదన్నే విధంగా మద్యం అమ్మకాలు**

**-మత్తు నిద్రలో ఎక్సైజ్ శాఖ అధికారులు**







**వర్ధన్నపేట , మే 19 (ప్రజా జ్యోతి):**

వర్ధన్నపేట మండలం లో ఇల్లంద వైన్ షాప్ తో పాటు వర్ధన్నపేట పట్టణ వైన్ షాప్ లలో నిత్యం ఉదయం సాయంత్రం తేడా లేకుండా ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోల ద్వారా బెల్ట్ షాపులకు మద్యం జోరుగా కొనసాగుతుంది. అడ్డు అదుపు చేసేవారు లేక పోవడంతో బెల్ట్ షాపులు గ్రామాల్లో వందల సంఖ్యలో పెరిగిపోతున్నాయి.

సోమవారం రోజున ఇల్లంద వైన్ షాపు నుంచి ఆటోలో మద్యం తరలిస్తుండగా ఎక్కడికి వెళ్తున్నాయని అడుగగా ఇల్లంద బోయినపల్లి వైన్స్ షాపు నుంచి ఉప్పరపల్లికి తరలిస్తున్నమని ఆటో నిర్వాహకులు ఆటో ముందు పైలెట్గా వెళుతున్నరు. ఈ విషయమై వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ స్వరూప ను వివరణ అడగగా వారు ఫంక్షన్ కోసం తీసుకు వెళ్తున్నారని , బెల్ట్ షాపులకు మద్యం ఎక్కడ తరలించడం లేదని చెప్పారు. అధికారుల తీరు ఇలా ఉండగా గ్రామాల్లో 50 నుంచి 60 .70 బెల్ట్ షాపులో గల్లీకో వైన్ షాపులు దర్శనమిస్తున్నాయి. ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారులు ప్రభుత్వం విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు నిలిపివేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**-మేడారం జాతరను తలదన్నే విధంగా బెల్ట్ షాపులు:**వరంగల్ నుండి ఖమ్మం వెళ్లే జాతీయ రహదారికి ఇరువైపులా కక్కిరాలపల్లి క్రాస్, ఉప్పరపల్లి క్రాస్ నుండి వర్ధన్నపేట బస్టాండ్ వరకు వందల సంఖ్యలో మద్యం బెల్ట్ షాపులు 24/7 అమ్మకాలు జరుగుతున్నవి. ఎక్సైజ్ శాఖ అధికారులు వైన్ షాపులలో నెల నెల మామూళ్ల మత్తులో నిమ్మకు నీరు ఎత్తనట్లు వ్యవహరిస్తున్నారని గుసగుసలు వినబడుతున్నాయి.

**-బెల్ట్ షాపులు పోలీస్ శాఖకు కనబడటం లేదా:**రోజు పెట్రోలింగ్ చేసే పోలీస్ శాఖ అధికారులకు బెల్ట్ షాపులు కనబడటం లేదా . వైన్ షాపుల నుండి మామూళ్ల పర్వం కొనసాగుతుందా. లేదా ప్రభుత్వం నుండి ఒత్తిడి చేస్తున్నారా. దేనికోసం చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. ఏనీ టైం మద్యం అమ్మకాలు జరగడం వలన జాతీయ రహదారిపై వాహనాలు నడిపే మద్యం ప్రియులు హిస్టారిదిగా మద్యం తాగి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని పలువురు మేధావులు గుసగుసలాడుతున్నారు. మోటర్ వెహికల్ చెకింగ్ డ్రింకింగ్ డ్రైవ్ చెకింగ్ లేకపోవడం వలన హిస్టారీతిగా తాగి ప్రమాదాలు జరిగి కుటుంబాలు అనాధలుగా మిగిలిపోతున్నాయని ప్రజలు అంటున్నారు. ఈ బెల్ట్ షాపులను నియంత్రించే అధికారులు ఉన్నారా. ఉంటే ఎప్పుడు నియంత్రిస్తారు. లేదంటే బెల్ట్ షాపులకు కూడా లైసెన్సులు ఇచ్చి రోడ్డుకు ఇరువైపులా మద్యం మార్కెట్ చేస్తారా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.



# కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పుష్కర స్నానం



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 19 (ప్రజాజ్యోతి):** కాళేశ్వరంలోనీ త్రివేణి సంగమం లో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దంపతులు సోమవారం రోజునపుష్కర స్నానమాచరించి ముక్తేశ్వరుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సంజయ్ కుమార్ మాట్లాడుతూకుంభమేళాలో 50 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిథ్యమిచ్చామని తెలిపారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు రూ.35 కోట్లు మాత్రమే కేటాయించారని అట్టి నిధులు సరిపోవని ఇంకొన్ని నిధులు కేటాయించాలన్నారు. కుంభమేళా సందర్భంగా 50 కోట్ల మంది భక్తులకు కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన ఆతిథ్యమిచ్చిందని, కాళేశ్వరం పుష్కరాలకు విచ్చేసే 50 లక్షల మందికి ఆతిథ్యం ఇవ్వాలని అన్నారు. సోమవారం కాళేశ్వరం విచ్చేసిన మంత్రికి జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పోలీస్ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య బండి



సంజయ్ దంపతులు సరస్వతి నదీమ తల్లి పుష్కర స్నానాన్నిఆచరించారు. అక్కడి నుండి నేరుగా సరస్వతి మాతను, శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నార. ఈ సందర్భంగా మంత్రి దంపతులకు పూజారులు ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా ఈరోజు కాళేశ్వరం విచ్చేసి పుష్కర స్నానం ఆచరించడం చాలా సంతోషంగా ఉందని, గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమని, 12 ఏండ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు హాజరై స్నానమాచరించడం ఆనందంగా ఉందని అన్నారు.



# ఆదర్శప్రాయుడు పుచ్చలపల్లి సుందరయ్య

## సిపిఎం మండల పార్టీ కార్యదర్శి యాకూబ్



**తొర్రూరు, మే 19 ( ప్రజా జ్యోతి ):** దేశంలోని బడుగు బలహీన నిరుపేద ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆదర్శప్రాయుడుకామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం తొర్రూరు మండల పార్టీ కార్యదర్శి ఎండి యాకూబ్ కొనియాడారు. సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని సిపిఎం మండల కార్యాలయంలో వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి యాకూబ్ మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 1936లో వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం వారి యొక్క జీవన విధానం మెరుగుపడాలని వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తన జీవితం మొత్తం కూలీల కొరకు, దేశంలోని నిరుపేద ప్రజల కోసం అంకితమిచ్చి ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపి దేశ ప్రజల కోసం పిల్లల్ని కూడా కనకుండా తన జీవితాన్ని మొత్తం దేశానికి అంకితం ఇచ్చాడని, ఆయన జీవితాన్ని ఇప్పుడున్న యువత ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీలో పని చేసే కూలీల సమస్యలు పరిష్కరించాలని ఉపాధి హామీపై కేంద్ర ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తుందని, ఈ విధానాలపై భవిష్యత్తులో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు జమ్ముల శ్రీను, మార్క సాంబయ్య, దొనక దర్గయ్య, పార్టీ సభ్యులు తాళ్ల వెంకటేశ్వర్లు, పెరమళ్ళ మధుబాబు, బండారి కొండయ్య, వరలక్ష్మి, శోభ, శ్రీలత, షమీన, అమీనా తదితరులు పాల్గొన్నారు.

# దర్గా గంధం జాతరకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

## ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్

**దామెర, మే 19 (ప్రజాజ్యోతి)::** దర్గా గంధం జాతరకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్టు ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ తెలిపారు. దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగులాపూర్ లోని సైలని బాబా దర్గాలో ఈనెల 21 నుంచి జరిగే 118 వ గంధం ఉత్సవాల బందోబస్తు ఏర్పాట్లను ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ సోమవారం పరిశీలించారు. పార్కింగ్ జాతీయ రహదారి తో పాటు గంధం తీసుకొచ్చే క్రమంలో భక్తులను నితంత్రించేలా రోప్ పార్టీ తదితర అంశాలపై దర్గా పీఠాధిపతి మరియు పోలీస్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా అంకిత్ కుమార్ మాట్లాడుతూ.. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ పరంగా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు. వీరి



వెంట పరకాల ఏసిపి సతీష్ బాబు, సీఐ రంజిత్ రావు,ఎస్ఐ కొంక అశోక్, దర్గా పీఠాధిపతి మహమ్మద్ అబ్దుల్ హమీద్ షా సైలాని బాబా ఉన్నారు.

# ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన తృతీయ వార్షికోత్సవం

**మరిపెడ,మే19(ప్రజాజ్యోతి):**మరిపెడ మండలం లచ్య తండా గ్రామ పంచాయితీ పరిధిలోని బొడ్రాయి పతిష్టాపనతృతీయవార్షికోత్సవాన్ని నిర్వహించారు.గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తండా గిరిజన ప్రజలంతా బోనాలతో బొడ్రాయి అమ్మవారి ప్రాంగణానికి తరలివచ్చి బోనాలు



సమర్పించారు.వేదపండితులు ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణల మధ్య నాభిశిల తృతీయ వార్షికోత్సవ పూజలు గ్రామస్తులు నిర్వహించారు. గ్రామ దేవత బొడ్రాయి వద్ద గ్రామంలోని గిరిజనులంతా భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేకంగా అభిషేకాలు,సామూహిక కుంకుమార్చన విశేష పూజలు వేద పండితులచే నిర్వహించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన యం ఆర్ పి ఎస్ నాయకులు

**హసన్ పర్తి, మే-19(ప్రజాజ్యోతి):**హసన్ పర్తి మండల కేంద్రం లోని డి కె ఎస్ గార్డెన్ లో హసన్ పర్తి మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాజీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు మేకల రాజన్న



మాదిగ కూతురు ఆయన చిరంజీవి సౌభాగ్యవతి నవ్య, శ్రీనివాస్ ల వివాహం లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎం ఎస్ పి జాతీయ నేత దళిత రత్న అవార్డు గ్రహీత మంద కుమార్ మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నేతలు పుట్ట రవి మాదిగ, ఆరెపల్లి పవన్ మాదిగ, రాజారపు బిక్షపతి మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రేణుకుంట్ల దుర్గా ప్రసాద్ మాదిగ, దార సారయ్య ,మల్లారి ఆనందం మాదిగ, పుల్ల శోభన్ మాదిగ, రామంచ సంపత్ మాదిగ, అంబాల కుమార్ మాదిగ, రామంచ మల్లేష్ మాదిగ, రామంచ ప్రభాకర్ జయగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, బోడ సాంబయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం పాదుపు సంఘం అధ్యక్షులుగా సృజన్ రావు

**భీమదేవరపల్లి మే 19 ప్రజా జ్యోతి:** ధర్మారం పురుషుల పొదుపు సంఘా%శీ% అధ్యక్షులుగా నిమ్మ శెట్టి రామ్ సృజన్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని కొత్తకొండ పురుషుల పొదుపు సమితి అధ్యక్షులు గాజుల సతీష్ నేతృత్వంలో జరిగిన ధర్మారం గ్రామ పురుషుల పొదుపు సంఘం మహాసభలో అధ్యక్షునిగా రామ్ సృజన్ రావును , ఉపాధ్యక్షులుగా పప్పు రవీందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పాలకవర్గం సభ్యులు తెలిపారు. 07వ వార్షికోత్సవం పురస్కరించుకొని ,ఘనకులు వార్షిక నివేదికను చదివి వినిపించ గా సంఘ సభ్యులు నివేదికను చప్పట్లతో ఆమోదించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు గుర్రపు కుమార్ స్వామి, గూడేల్లి నాగరాజు ,గాడి పెల్లి హరీష్, ఆవుల కుమారస్వామి ,కాదాసు ప్రవీణ్, తాడూరి వరుణ్, ఈగ శ్రీనివాస్, పడాల సాయి ,చల్ల కిరణ్ ల తోపాటు





సమితిగణకులు గజ్జల రవీందర్, సంఘ ఘనగులు దమ్మంపేట కుమారస్వామి, గోపగోని రవికుమార్లు తోపాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన కరెంటు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

-లో వోల్టేజ్ నివారణ కోసమే సబ్ స్టేషన్ ల ఏర్పాటు

- రైతులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే ప్రభుత్వ లక్ష్యం.-జగన్నాథ పెళ్లి గ్రామంలో

-2 కోట్ల90 లక్షల రూపాయల అంచనా వ్యయ%శీ%తో 33/11 సబ్స్టేషన్ పనులకు భూమి పూజ

-సబ్ స్టేషన్ పనులకు భూమి పూజ చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి





**రాయపర్తి ,మే 19 ,ప్రజాజ్యోతిః**
మండలంలోని జగన్నాథపల్లి గ్రామంలో సుమారు రెండు కోట్ల 90 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 33/11 కె.వి. నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు సోమవారం భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశశ్విని ఝాన్సీ రెడ్డి , పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి అధికారులు, గ్రామస్తులు, స్థానిక నాయకులు,ప్రజలు అడుగడుగునా కోలాటాలు మేళ తాళాలు పూలతో,పూల గుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు.విద్యుత్ ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మండల ముఖ్య నాయకులు నంగునూరి అశోక్ కుమార్–శారద దంపతులు,ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రేడ్డి లను శాలువాలతో సత్కరించి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికి నాణ్యమైన విధ్యుత్ అందిచడమే లక్ష్యంగా ,హై ఓల్టేజ్ సమస్యను నివారించడానికి గ్రామ ప్రజల రైతుల కోరిక మేరకు గ్రామంలో 33/11విధ్యుత్ ఉపకేంద్రాన్ని ఎర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రేడ్డి అన్నారు త్వరితంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినారు, ఎన్నో సంవత్సరాలుగా రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు తొలగించేందుకు విద్యుత్ ఉపకేంద్రాని ఏర్పాటు చేస్తున్నట్లు, ఈ ఉపకేంద్రం వలన చుట్టుపక్కల గ్రామాల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ సబ్ స్టేషన్ మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రేడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతున్నదని, ముఖ్యంగా పేద ప్రజలకు సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 500 రూపాయలకే గ్యాస్ పథకం 2 యూనిట్ల లోపు ఫ్రీ కరెంట్ , యువత కోసం రాజీవ్ యువ శక్తి వికాస పథకం, ప్రభుత్వం వచ్చిన సంవత్సరం లోపే 55 వేల మంది నిరుద్యోగులకు జగన్ ఇవ్వడం జరిగిందని ఒక పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం పాలకుర్తి నియోజకవర్గం లో నిరుపేదల కోసం 3500 ఇళ్ల నిర్మాణాలను చేపట్టడం జరుగుతున్నదని ఎలాంటి పైరవిలకు తావు లేకుండా అర్హులైన వారికి అందజేయడం జరుగుతుందని తమ ప్రభుత్వం చెప్పింది చేసి చూపెట్టడం రైతులకు సన్న వడ్లను కొని 500 రూపాయలను కోనసీగా ఇచ్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీ రెండు లక్షల లోపు ఉన్న వారికి అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలోబ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, అన్న వర్ధనపేట మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, కృష్ణమాచార్యులు, పెండ్లి మహేందర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, ఎనగందుల మురళి, ఏసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్,అఫ్రోజ్ ఖాన్,మండల ముఖ్య నాయకులు, అధికారులు, గ్రామ పార్టీ నాయకులు,పార్టీ కార్యకర్తలు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ విజయంతో ఆర్.ఎం.పి పి.ఎం.పి ఆధ్వర్యంలో తిరంగా యాత్ర

**– హాజరైన భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర**



**గణపురం ప్రజాజ్యోతి మే 19:**
ఆపరేషన్ సిందూర్ విజయం నేపథ్యంలో, పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత సైన్యానికి దేశమంతా ఏకమై అభినందనలు, ప్రశంసలు తెలుపుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం ఆర్.ఎం.పి. పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు నడిగోటి రాములు ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. 150 అడుగుల త్రివర్ణ పతాకం తో సాయిబాబా టెంపుల్ నుండి గణపురం చౌరస్తా వరకు పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా మన ఐక్యత చాటడానికి, తిరంగా యాత్ర ఆర్.ఎం.పి పి.ఎం.పి లు నిర్వహించడం అభినందనీయమన్నారు.మన దేశ సైనికుల పోరాట పటిమను కీర్తిస్తూ, భారతదేశంపై ప్రేమను చాటుతూ ప్రతి ఒక్కరూ ఈ తిరంగా యాత్రలు చేయాలన్నారు. భారత సైన్యం ఆపరేషన్ సింధుర్ లో విజయం సాధించడం దేశానికి గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు మోటపోతుల శివశ%శీ%కర్ గౌడ్. భూపాలపల్లి టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పుప్పాల రాజేందర్ పటేల్ భూపాలపల్లి కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ పటేల్ ముత్యాల రాజయ్య రాజయ్య. మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్. మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణరావు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్. బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్. మండల సమైక్య ఏపిఎం ఇమామ్. భూపాలపల్లి జిల్లా ఆర్ఎంపి పి.ఎం.పి అసోసియేషన్ చైర్మన్ చాగర్తి లక్ష్మీనారాయణ. ఎథిక్స్ కమిటీ చైర్మన్ కూతురు రమణ. జిల్లా కోశాధికారి దౌడు రమేష్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ దూలం కుమార్. రాష్ట్ర నాయకులు వైనాల వెంకన్న. మండల ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్. కోశాధికారి అజ్మత్. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చివరిగింజ వరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుంది




**మరిపెడ,మే19(ప్రజాజ్యోతి):**
రైతులు పండించిన ప్రతి గింజను చివరి వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ.ప్రేమ్ కుమార్,డీఎం సీఎస్ కృష్ణవేణిలు తెలిపారు.సోమవారం మరిపెడ తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు, రవాణా సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రబీ సీజన్ తో పోలిస్తే ఈసారి ధాన్యం సేకరణ పెరిగిందని ఇప్పటివరకు జిల్లాలో 80% దాన్యం సేకరణ పూర్తయిందని అన్నారు.రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రతి ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అని అన్నారు.సమావేశంలో తహశీల్దార్ కృష్ణవేణి కూడా పాల్గొన్నారు.

## వేణుగోపాల్ అంతిమయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు


**కొత్తగూడ మే 19 ప్రజాజ్యోతిః**మండలంలోని బత్తులపల్లి కాంగ్రెస్ పార్టీ



కుటుంబంకు చెందిన జాడి వెంకన్న వారి తనయుడుజాడి వేణుగోపాల్ ఆదివారం 18 2025 సాయంత్రం మదగూడెం క్రాస్ రోడ్ వద్ద ద్విచక్ర వాహనం ప్రమాదంలో తుది శ్వాస విడిచారు నేడు వారి స్వగృహంలో వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి. వజ్జ సారయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు.జాడి వెంకటేశ్వర్లు గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలుదండి వేణు కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు.జనగాం రామస్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతిని తెలిపి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## బయ్యారం మండల తాహశీల్దార్ గా సిహెచ్. నాగరాజు.

**బయ్యారం, మే 19. ప్రజా జ్యోతిః**మండల తాహశీల్దారుగా( సబ్



రిజిస్టార్) పనిచేస్తున్న బి .విజయ బదిలీపై కురవి మండలానికి బదిలీ పై వెళ్లారు. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల తాహశీల్దారుగా పనిచేస్తున్న నాగరాజు ను బయ్యారం మండలానికి బదిలీ చేస్తున్నట్లు జిల్లా అధికారులు ఉత్తర్వులు జారిచేశారు.సోమవారం బయ్యారం మండల నూతన తహసిల్దార్ గా సిహెచ్. నాగరాజు సోమవారం బాధ్యతలు చేపట్టినట్లు రెవిన్యూ సిబ్బంది తెలిపారు.

## కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

**గణపురం ప్రజా జ్యోతి మే 19:** గణపురం మండలం పరశురాం పల్లి లో ఎమ్మెల్యే శ్రీ గండ్ర



సత్యనారాయణ ఆదేశాల తో పరశురాం పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షున్ని గ్రామ పెద్దలు అందరూ కలిసి ఏకగ్రీవంగా శ్రీ పెంట రవీందర్ ని ఎన్నుకోవడం జరిగింది నాయకులు శ్రీ తాళ్లపల్లి భాస్కర రావు శ్రీ చింతి రెడ్డి సమ్మిరెడ్డి పలకల రామ్ రెడ్డి కొడారి బాబు యాదవ్ ఉడుత రవీందర్ గ్రామ పెద్దలు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

# ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ దరఖాస్తుల సర్వే, మార్కింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 19 (ప్రజాజ్యోతి) :**
ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ దరఖాస్తుల సర్వే, మార్కింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 90 శాతం ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ పూర్తయిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, మిగిలిన పెండింగ్ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే పరిశీలన చేసిన దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ లో త్వరగా నమోదు చేయాలని, పైలట్ మండలాల కింద 12 గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ మార్కింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో బేస్మెంట్ పూర్తైన వాటికి నగదు చెల్లింపుల్లో కూడా రాష్ట్ర స్థాయిలో జిల్లా ఉన్నత స్థానంలో ఉందన్నారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల కింద ఉప కులాల వారీగా అర్హులను ఎంపిక చేసేందుకు గాను క్షుణ్ణంగా దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు. అదే విధంగా జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరుగుతోందని, ఇంకా 20 శాతం ధాన్యం కొనుగోలు మిగిలి ఉందని, అందుకు సంబంధించి కొనుగోళ్లు మొత్తం పూర్తయ్యే వరకు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. సన్న బియ్యం పంపిణీ కేంద్రాలను (రేషన్ దుకాణాలు, చౌక ధరల దుకాణాలను) తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు సందర్శించి, పర్యవేక్షించాలన్నారు. తాగునీటి సరఫరాలో వేసవి కార్యాచరణ ప్రణాళికను సక్రమంగా అమలు చేయాలని, అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, ఎక్కడా కూడా మంచి నీటికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఎరువుల దుకాణాలను తహసీల్దార్లు, ఏఈఓలు, ఎంఏఓలు, మండల ప్రత్యేక అధికారులు సందర్శించి, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, జిల్లాకు సరిపడా విత్తనాలు వచ్చాయని, విత్తనాల కొరత రాకుండా, నాణ్యమైన విత్తనాల క్రయవిక్రయాలు జరిగేలా చూడాలని, ప్రతి దుకాణంలో ధరల పట్టిక బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్డిఓ వసంత, డిఏఓ రామారావు నాయక్, డీసీఎస్ఓ సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్'లో దాగివున్న అసలు నిజాలను బహిర్గతం చేయాలి.!

**-పహల్గామ్ హత్యలపై పూర్తి స్థాయి విచారణ జరపాలి.!**

**-ట్రంప్ ప్రభుత్వానికి నరేంద్ర మోడీ మోకరిల్లడాన్ని నిరసిద్దాం.**

**-గౌని ఐలయ్య.**




**బయ్యారం,మే 19. ప్రజా జ్యోతిః**
జమ్మూకాశ్మీర్ రాష్ట్రం పహల్గామ్ లో మన దేశ పర్యాటకులను మతం ఆధారంగా దారుణంగా చంపడం కాశ్మీరీలతో సహా దేశమంతా విస్తృతంగా ఖండించిందని,కాశ్మీర్ లోయలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూనే,భద్రతా లోపాలతో సహా సంఘటనకు సంబంధించిన వివిధ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు.పహల్గామ్ హత్యలపై సమగ్రమైన ఉన్నత స్థాయి దర్యాప్తును చేపట్టి, నిందితులను చట్టం ముందుకు తీసుకురావాలనీ ఆయన డిమాండ్ చేశారు. పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు కొత్తపేటలో సోమవారం జరిగిన మండల స్థాయి సదస్సులో ఆయన ప్రసంగిస్తూ ఈ దాడికి పాల్పడింది పాకిస్తానేనని మోదీ నేతృత్వంలోని ఆరెస్సెస్-బిజెపి ప్రభుత్వం మే 7వ తేదీ అర్ధరాత్రి తర్వాత పాకిస్తాన్ పాలిత కాశ్మీర్, పంజాబ్ (పాకిస్తాన్)లోని అనేక కేంద్రాలపై క్షిపణి దాడులను ప్రారంభించిందని,దీని తరువాత భారతదేశం, పాకిస్తాన్ రెండూ తీవ్రమైన సరిహద్దు దాడులను ప్రారంభించాయని, ఈ దాడులు భారతదేశం, పాకిస్తాన్ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా లేని పూర్తి స్థాయి యుద్ధంగా మారే ప్రమాదంగా మారిందని అన్నారు. రెండు దేశాల సరిహద్దు రాష్ట్రాలలో వినాశకర బెదిరింపులకు ఉభయ దేశాలూ పాల్పడ్డాయని అన్నారు.మే 10న సాయంత్రం 5 గంటల నుండి కాల్పుల విరమణ అమలులోకి వచ్చిందని,అయితే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తొలుత కాల్పుల విరమణ చేశాడని, ఈ ప్రకటన మోడీ ప్రభుత్వ లొంగుబాటును బహిర్గత పరిచిందని అన్నారు. మోడీ నేతృత్వంలోని ఆరెస్సెస్-బిజెపి ప్రభుత్వం సామ్రాజ్యవాదానికి విధేయులుగా ఉండి ఆరెస్సెస్ గత సంప్రదాయాన్ని ఇప్పటికీ ప్రభుత్వం పాటిస్తోందని నిరూపణయిందని అన్నారు.ఈ దాడుల ప్రారంభం జరిగిన తీరు, కాల్పుల విరమణ ఒప్పందం, వీటిలో సామ్రాజ్యవాద శక్తుల పాత్రతో సహా అన్నింటినీ బహిర్గత పరచాలన్నారు. విదేశీ శక్తులు ముఖ్యంగా అమెరికా పాత్రతో సహా అన్నింటినీ బహిరంగ పరచాలని డిమాండ్ చేశారు.పహల్గామ్ హత్యలపై పూర్తి స్థాయి, ఉన్నత స్థాయి విచారణ జరపాలనీ "ఆపరేషన్ సింధూర్" కు సంబంధించిన అన్ని వాస్తవాలనూ బహిర్గతం చేయాలని గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. పార్టీ మండల కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సదస్సులో పార్టీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా నాయకులు యాకన్నలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాదంశెట్టి నాగేశ్వరరావు, ఊకె పద్మ, చింతా వెంకన్న, తోకల వెంకన్న, తుడుం వీరభద్రం, నేతకాని రాకేశ్ రామగిరి బిక్షం, బానోత్ నర్సింహా, మేకపోతుల నాగేశ్వరరావు,రామచంద్రుల మురళీ,ఏపూరి వీరభద్రం,బొల్లం సోమక్క, కుంజ నర్సక్క, యాతం భారతమ్మ,చల్లా క్రిష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ లో విద్యుత్ అంతరాయం

**గణపురం ప్రజాజ్యోతి మే 19:**
మంగళవారం 20.05.2025 రోజున 33కేవీ పెద్దాపూర్ ఫీడర్ లో టవర్ వర్క్ విద్యుత్ లైన్ మరమత్తులు జరుగు తున్నాయి, కావున ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం జరుగును, కావున గణపురం మండలం కొండపూర్ సబ్ స్టేషన్ పరిది లోని విద్యుత్ వినియోగ దారులు సహకరించగలరని విద్యుత్ ఏఈ వెంకటరమణ కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయండి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### దుగ్గొండి మండలం రేకంపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్





**నర్సంపేట,19 మే,ప్రజాజ్యోతిః** దుగ్గొండి మండలం లోని రేకంపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ఇండ్లు నిర్మించుకుంటున్న రంపిసా అశ్వినీ, రంపిసా కళావతి లతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు.లబ్ధిదారుల ఖాతాలో బేస్మెంట్కు లక్ష, రూఫ్ లెవల్ బిల్లు మొత్తం 2 లక్షలు రూపాయలు జమచేయడం జరిగిందని, నిర్మాణం పూర్తి కాగానే మిగతా రూ 3 లక్షలు జమ చేస్తామని కలెక్టర్ అన్నారు. ఎటువంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం నుండి నేరుగా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ అయినందుకు లబ్ధిదారులుసంతోషం వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్, ఎంపిడిఓ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 40 ఏళ్ల అనంతరం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



### గురువులను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు

**గణపురం ప్రజాజ్యోతి మే19 :**
40 ఏళ్ల అనంతరం పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్ లో 1985-1986 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు.సమావేశానికి ముందుగా వందేమాతరం తో ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన గురువు లచే నిర్వహించారు. ఈ సందర్భంగాగురువులను సన్మానించి విద్యార్థులందరూ 40 సంవత్సరాల క్రితం చదివిన స్మృతులు నెమరూ వేసుకున్నారు ఈ కార్యక్రమానికి ఫ్రొబెల్ మోడల్ హై స్కూల్ డైరెక్టర్ ఎల్ యాదగిరి గౌడ్ అధ్యక్షత వహించగా మారగాని శ్రీనివాస్ గౌడ్ యంసారీ రాజన్న ముల్కనూరు రవి మిరియాల రత్నయ్య ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సుమారు 70 మంది పూర్వ విద్యార్థులు, గురువులు వారి పరిచయాలు వారి కుటుంబ జీవనం భవిష్యత్తు గురించి చర్చించుకున్నారు.

# కామ్రేడ్ సుందరయ్య జీవితం అన్ని వర్గాల వారికి ఆదర్శం

**సిపిఐ (ఎం)**

**పాలకుర్తి మే19/ ప్రజా జ్యోతి/**

అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య జీవితం దేశంలో అన్ని వర్గాల వారికి ఆదర్శమని కమ్యూనిస్టుగా నిరాడంబర జీవితాన్ని గడిపిన మహోన్నతుడు సుందరయ్యని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు సోమవారం నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో సుందరయ్య 40వ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుందరయ్య జీవితం ఒక కమ్యూనిస్టులకే కాకుండా అన్ని రంగాల ప్రజలకు ఆదర్శమని వారు సమాజంలోని కుల వివక్షత అంటరానితనం చూసి చలించి పోయారని,అసమానతలు అంతరాలు లేని సమాజం కోసం ఆయన విశేష కృషి చేశారన్నారు.వారి జీవితం అనేక త్యాగాలతో నిర్మిత మైందని. పిల్లలు పుడితే ఉద్యమానికి దేశానికి సేవ చేయలేనని పిల్లలు పుట్టకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నారన్నారు. సుందర వెంకటరామిరెడ్డి పేరును




సుందరయ్యగా మార్చుకున్న మహోన్నత వ్యక్త ని, అత్యంత నిరండంబర జీవితం గడిపారని అందుకు ఉదాహరణ పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లేవారని. నేటి తరానికి ఆదర్శమని, 15 ఏళ్ల వయసులోనే పార్టీని స్థాపించి నెల్లూరు జిల్లాకు ఆదర్శవంతంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సోమసత్యం, ఏదునూరి మదార్, మూస్కు ఇంద్రారెడ్డి, నాయకులు కొడగాని మల్లేష్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యంకొనుగోలు వేగం పెంచాలి: నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**రైస్ మిల్లర్లతో నర్సంపేట ధాన్యం కొనుగోలుపై సమీక్ష:జిల్లా కలెక్టర్ సత్య శారద**





**నర్సంపేట:19 మే, ప్రజాజ్యోతి:**

నర్సంపేట రైతు వేదికలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి అధికారులు, రైస్ మిల్లర్లతో నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్షించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ. రైతులు నష్ట పోకుండా ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని నర్సంపేట ఎమ్మెల్యే అన్నారు. రబి కాలంలో నియోజకవర్గంలో ని 6 మండలాల్లో అధిక వరి దిగుబడి వచ్చిందని, ఇప్పటివరకు 40 శాతం ధాన్యం కొనుగోలు చేసారని అన్నారు. క్షేత్ర స్థాయిలో మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి అధికారులు ధాన్యం నిలువ వివరాలు సేకరించి ,దాని ప్రకారం ప్రణాళికాబద్ధంగా లారీలను, హమాలీలను ఏర్పాటు చేసుకొని వేగవంతంగా మిల్లులకు తరలించాలని అన్నారు. రైస్ మిల్లర్లకు సామర్థ్యాన్ని బట్టి వెంటనే కేటాయింపులు చేయాలని అధికారులను ఆదేశించారు. కొంత మంది మిల్లర్లు కావాలని తరుగు పేరుతో రైతులను ఇబ్బం దులు పెడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ట్రక్ షీట్ ప్రకారమే తీసుకోవాలని కోతలు విధిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. 1638 రకం ధాన్యం ను గ్రేడ్ ఏ క్రింద పరిగణించి వాటిని తిరస్కరించకుండ తీసుకోవాలని అన్నారు. ఎక్కువ నూకలు వస్తున్నాయని బోయిల్డ్ రైస్ క్రింద తీసుకోనుటకు అనుమతించాలని మిల్లర్లు ఎమ్మెల్యే కు తెలుపగా, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకొంటామని ఎమ్మెల్యే అన్నారు. రైతులు పండించిన ప్రతీ గింజ ను ప్రభుత్వం కొనేందుకు సిద్ధంగా ఉందని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు.

**జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ :**నర్సంపేట నియోజకవర్గంలో 1.07 మెట్రిక్ టన్నుల అంచనా ధాన్యం సేకరణ లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 31.54 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశామన్నారు. , ఇంకను 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓపిఎం ఎస్ నమోదు వెంటనే చేయాలని,తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్‌మిల్లులకు పంపించాలని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువలను వెంటనే ఖాళీ చేసే ప్రయత్నం చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకూడదని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే నిర్దేశిత మిల్లులకు తరలించాలని తెలిపారు. అవసరమగు లారీలు సమకూర్చాలని జిల్లా రవాణా అధికారిను కలెక్టర్ ఆదేశించారు. హమాలీల కొరత తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లుల వద్ద సకాలంలో అన్‌లోడింగ్ చేసుకునేలా పర్యవేక్షించాలన్నారు. తగినంత టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ సమీక్ష లో ఆదనపు కలెక్టర్ సంధ్యా రాణి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, ఆర్డీఓ ఉమారాణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం ప్రజాజ్యోతి మే 19:**

గణపురం మండలం బుద్దారం గ్రామంలో శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు **గండ్ర పద్మ - సత్యనారాయణ రావు** దంపతులు. అనంతరం దేవాలయంలో హనుమాన్ స్వాములకు బిక్ష (అన్నదానం) పెట్టినారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# భద్రాచల రాముని తలంబ్రాల పంపిణీ



**గణపురం ప్రజాజ్యోతి మే 19:**

గణపురం మండలంలోని ధర్మారావుపేట శ్రీ ఉమా మహేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో భద్రాచల రాముని కళ్యాణ తలంబ్రాల పంపిణీ కార్యక్రమం సోమవారం చేపట్టారు. ప్రతి సంవత్సరం గోటితలంబ్రాలను శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో భద్రాచల సీతారాముల కళ్యాణానికి పంపించడం జరుగుతుంది. స్వామివారి కళ్యాణం అనంతరం వారు కూడా శ్రీరామనవమి మళ్లీ మనకు ఆ కళ్యాణ తలంబ్రాలను పంపించడం అనాదిగా వస్తుంది ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో తలంబ్రాలను పంపించడం జరిగిందని. ఈ ముత్యాల తలంబ్రాలను గోటి తలంబ్రాల కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్క సభ్యునికి అందించడం జరుగుతుందని దాదాపు 200 మంది జయశంకర్ జిల్లాతో పాటు ములుగు జిల్లా వారు కూడా ఈ కార్యక్రమాన్ని శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో చేయడం జరిగిందని. ధర్మరావుపేట తో పాటు బసవరాజు పల్లి 1000 క్వాటర్స్ తిరుమలగిరి కాశీందేవ్ పేట గ్రామాల వారికి పంపించడం జరుగుతుందని ఉమామహేశ్వర సేవా సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.

# నేడు ఆంజనేయస్వామి దేవాలయంలో మహా అన్నదానం



**గణపురం ప్రజాజ్యోతి మే 19:** నేడు మంగళవారం గణపురం మండల కేంద్రంలోని శ్రీ దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ మాల ధారణ భక్తులకు భిక్ష మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వేద పండితులు ఆలయ అర్చకులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలాచార్యులు తెలిపారు. గ్రామంలోని హనుమాన్ భక్తులు గ్రామస్థులు పాల్గొని అన్నప్రసాదాలులి స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్నిబోనాల ఉమా- రాజమౌళి దంపతులు ఏర్పాటు చేయనున్నట్లు అర్చకులు వేణుగోపాలచార్యులు తెలిపారు.

# బాధితులకు అండగా ఉంటా



**రాయపర్తి,మే 19(జర్నలిస్ట్ వార్త):**
పేద ప్రజలకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ద్వారా అండగా ఉంటానని ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మండలంలోని మహబూబ్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ బీరెల్లి సమక్క,కుమారుడు బిరెల్లి మహేందర్,మండల కేంద్రానికి చెందిన ఎండీ ఇమామ్ బి, కేశపురం గ్రామానికి చిలుముల సోమయ్య,ఆరే గూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు ఇంగిలి మోహన్ లు ఇటీవల వివిధ కారణాలతో మరణించగా సోమవారం మృతుల కుటుంబాలను ఆయన పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ బిజినుగు అనిమి రెడ్డి, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి,గాదె రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గారె నర్సయ్య, ఐత రాంచందర్, ముద్రబోయిన సుధాకర్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చిలువేరు సాయి గౌడ్, కొమ్ము రాజు, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి, మైన వెంకటేశం,చలుముల యాకయ్య,మన్నమయ్య,మల్లయ్య,నాగన్న,నంధాకర్, తదితరులు,పతదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిచ్చి త్వరిత గతిన పరిష్కరించాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ జి.సంపత్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించామని అదనపు కలెక్టర్ సంపత్ రావు తెలిపారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి ని ఆశ్రయిస్తున్నారని,వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని,సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో 37 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూమి సమస్యలు 10,గృహ నిర్మాణ శాఖకు-09,పెన్షన్- 02,ఉద్యోగం కోసం-01, ఇతర శాఖలకు సంబంధించినవి - 15 దరఖాస్తులను వచ్చినట్లు తెలిపారు.వాటిని వెంటనే సంబంధిత అధికారులకు సమావేశంలోనే బదిలీచేసివాటిని పరిష్కరించాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి రవి, సివిల్ సప్లైస్ అధికారి ఫైజల్ హుస్సేన్,సివిల్ సప్లైస్ మేనేజర్ రాంపతి, డిఎస్సీ డిఓ లక్ష్మణ్ నాయక్,డిసిఓ సర్దార్ సింగ్,డిడబ్ల్యుఓ శిరీష,జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్,విద్యుత్ శాఖ డిఈ నాగేశ్వర రావు, లీడ్ బ్యాంకు మేనేజర్ జయ ప్రకాష్,వివిధ జిల్లా స్థాయి అధికారులు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చివరిగింజ వరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుంది

**- పౌర సరఫరాల శాఖ అధికారి ఏ.ప్రేమ్ కుమార్**




**మరిపెడ,మే19(ప్రజాజ్యోతి):**
జిల్లా యంత్రాంగమంతా రైతులకు అండగా ఉందని పౌరస రఫరాల శాఖ అధికారి ఏ. ప్రేమ్ కుమార్, డీఎం సీఎస్ కృష్ణవేణి పేర్కొన్నారు.సోమవారం జిల్లాలోని మరిపెడ మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై డిఎం సివిల్ సప్లైకృష్ణవేణి, విలేకర్లతో మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోళ్లపైప్రత్యేకదృష్టిసారించిందన్నారు. మరిపెడ మండలంలో గత రబీ సీజన్2023-24లో 6346,మెట్రిక్ టన్నులు కాగా ఈ రబీ సీజన్లో 2024- 25ఇప్పటి వరకు అత్యధికంగా 35,571,మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు తరలింపు జరిగిందన్నారు,యాసంగి 2024-25 కాలానికి సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు లక్షా 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని,గత రబీ సీజన్ తో పోలిస్తే ఈసారి ధాన్యం సేకరణ నాలుగింతలు దిగుబడి పెరిగిందని, ఇప్పటివరకు జిల్లాలో 75 శాతం ధాన్యం సేకరణ పూర్తయినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ నిత్యం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, ధాన్యం సేకరణ, తరలింపును సమర్థవంతంగా నిర్వహించడానికి 18 మండలాల తహసీల్దార్లు,మండల ప్రత్యేక అధికారులను పర్యవేక్షకులుగా నియమించడం జరిగిందన్నారు,ధాన్యం కొనుగోలు,లారీలు,గోనె సంచుల సమాచారం పట్ల రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,అధికారులు ధాన్యాన్ని మిల్లులకు సకాలంలో తరలించి రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఇప్పటివరకు ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు జరగడం వల్ల రైతులకు వేగవంతంగా నగదు చెల్లింపులు చేస్తున్నామని, కేంద్రానికి వచ్చే ప్రతి గింజ కొనడం పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా చూడాలని కలెక్టర్ నిరంతరం సమీక్షలతో ఆదేశిస్తున్నారన్నారు.కాగా, ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 26843 మంది రైతుల నుంచి సన్న ధాన్యం లక్షా 4 వేల 626 మెట్రిక్ టన్నులు, దొడ్డ రకం 27450 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.185 కోట్లను రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు.ఇదే సీజన్ లో గత ఏడు 2023-24 సంవత్సరంలో 33850 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, 2024-25 సంవత్సరంలో ఇప్పటివరకు చూసుకుంటే గణనీయంగా లక్షా 32వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు,ఇంకా తేమ శాతం రాని ధాన్యం కేంద్రాల్లో ఉందని, వాటికి సంబంధించిన కొనుగోళ్ల ప్రక్రియ కూడా పూర్తయితే కొనుగోలులో మరింత వృద్ధి నమోదు అవుతుందని వెల్లడించారు. అధికార యంత్రాంగం ఈ దిశగా రైతులకు ఎప్పటికప్పుడు వాతావరణంలో చోటు చేసుకునే మార్పులను తెలియజేస్తూ అప్రమత్తం చేస్తున్నామని, ధాన్యం కూడా ఎక్కడ తడవకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. జిల్లాలో ఇంకా 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని, దానికి అనుగుణంగా 56 వేల మెట్రిక్ టన్నుల మిల్లింగ్ సామర్థ్యం ఉందని, గోనె సంచులు కొనుగోలు కేంద్రాల వద్ద సరిపడా అందుబాటులో ఉన్నాయని, కావున రైతులు ఎలాంటి ఆందోళనలకు గురి కాకుండా గురికి కావద్దన్నారు, కొన్ని చోట్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యం, అక్రమాల గురించి మా దృష్టికి వచ్చిందని, అలాంటి కొనుగోలు కేంద్రాలను గుర్తించడం జరిగిందని, వాటి మీద దర్యాప్తు చేసి బాధ్యులపై ఖచ్చితంగా శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ పాత్రికేయుల సమావేశంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్,స్థానిక తాహసిల్దార్ కే కృష్ణవేణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కమలహాసన్ అనుమతి లేనిదే... దరఖాస్తు దర్వాజ దాటదా

**- పాయింట్ ఫైవ్ లేనిదే ఫైల్ ముట్టడట- అయన అమాయకత్వమే ఈయనకు బలమా.- బహిరంగంగా ఏద్దేవా చేయడం కమలహాసన్ కీ సొంతం.- రోజు వారి లెక్కలు... సాయంత్రం అప్పగింత**

**- హసన్ తలుచుకుంటే కానిదేముంది**



**నర్సంపేట,మే19,ప్రజాజ్యోతి:**
పట్టణ కేంద్రంలో ఉన్న ఒక కార్యాల యంలో కమలహాసన్ కార్యక్ర మాలు ఎక్కువ కావడం కారణంగా అనుమతి లేనిదే దరఖాస్తులు కార్యాలయ దర్వాజ దాట ను అంటున్నాయి. అయన పై అధికారి అమాయకత్వం ఎం తెలియదనే గిరి గీసుకుని తన హవాను కొనసాగి స్తున్నాడు. దర్జాగా దళారులని ఏర్పాటు చేసుకొని దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా నడిపిస్తున్నాడు.

**దస్తావేజు లేకరులే దళారులుగా:**
దస్తావేజు లేకరులే దళారులుగా మారి కమలహాసన్ కీ అన్ని విధాలా సహాయాలు చేస్తూ తమ పనిని ఒక రేటుగా నిర్ణయించుకుని అందించి దరఖాస్తులు మార్పిడి చేస్తున్నారు. ఏ మాత్రం తగ్గకుండా తాను నిర్ణయించుకున్న రేటు రాబట్టడంలో హసన్ దిట్ట.కార్యాలయం తెలిపిన వివరాల ప్రకారం 2 నుండి 5 శాతం వరకు ఉంటుందని వినికిడి.

**రోజంత లెక్కలు... సాయంత్రం అప్పగింత...**
ఉదయం నుండి కార్యాలయం లో జరిగిన అన్ని లెక్కలు కార్యాలయ సిబ్బందిలో ఒకరు(100 తీసుకునే వారు) లెక్క కట్టగా ఔట్సోర్సింగ్ వ్యక్తి సహాయంతో రాజు కేంద్రంగా లెక్కలు అప్పగింతలు జరుగుతాయి.దరఖాస్తులు మార్పిడి జరిగిన వెంటనే లెక్క అప్పచెప్పాల్సిందే. లేదంటే దరఖాస్తు దర్వాజ దాటకుండా అడ్డుపడి పాత లెక్కలు తీసి రాబట్టు తారు. -

**దరఖాస్తు పరిశీలన అంతంత మాత్రమే...**
దరఖాస్తు పరిశీలన అంతంత మాత్రంగానే చేస్తూ కార్యాలయం కాలం వెళ్లదీస్తుంది అనడానికి ఈ మధ్య జరిగిన గ్రామాల కేంద్రంగా జరిగిన నకిలీ రిజిస్ట్రేషన్లు అంతేకా కుండా పలువురి అధికారుల స్టాంపు లను సంతకాలను ఫోర్జరీ చేసిన చేస్తున్న వారిని సైతం కార్యాలయం ప్రోత్సహించి దరఖాస్తులను దాటవేస్తున్న దుస్థితి చర్యలు తీసుకోవాల్సిన వారే చర్యలు జరిపి అన్నిందితులకు సహకరిస్తూ కాసులు దండుకుంటున్న పరిస్థితి.

**తీసుకొచ్చిన మార్పులతో తగ్గిన అవినీతి:**
ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు మార్పుల మూలంగా సదర్ కార్యాలయంలో అవినీతి కొంతమేర తగ్గింది అనడంలో సందేహం లేదు ఎందుకంటే కొన్ని మార్పుల మూలంగా సాంకేతిక పరిజ్ఞానంలో మార్పుల కారణంగా దస్తావేజులు రూపొది ద్దుకుంటున్న కారణంగా మార్పుల అంశాలు కార్యాలయం పరిధిలో లేకపోవడంతో ఏమి చేయలేని పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్లాట్ పద్ధతి సైతం పూర్తిగా అమలయితే కొంతమేర వసూళ్ల పర్వం తగ్గొచ్చు అని ఆశ పడాలి కానీ అమలు అయితుంది అనేది అసాధ్యమే ఎందుకంటే కార్యాలయంలో ఘనుల గొప్ప మామూలుదేం కాదు.

## 2000 మెట్రిక్ టన్నుల గోదాంను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్.

పరకాల, మే 19, ప్రజా జ్యోతి.పరకాల వ్యవసాయ మార్కెట్ లో 2000 మెట్రిక్ టన్నుల గోదాంను హమాలి యూనియన్ అధ్యక్షులు లంకదాసర అశోక్ అధ్యక్షతనలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి గోదామును రిబ్బన్ కటింగ్ చేయగా సివిల్ సప్లై డిఎం మహేందర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదే విధంగా సివిల్ సప్లై మేనేజర్ రాజు, పిఏసిఎస్ సి ఓ నాగరాజు, ప్రశాంత్, వ్యవసాయ మార్కెట్ హమాలి యూనియన్ ముఠా మేస్త్రిలు కొడపాక ఐలయ్య, కోయిల శంకర్, కోట యాదగిరి, రేణికుంట్ల రాజయ్య, బొట్ల భద్రయ్య, మోరే రవి, రేణికుంట్ల ధర్మ, ఎస్.కె కుమార్, ఎస్ కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్

**ప్రజావాణికి 86 వినతులు.**

హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 19, ప్రజా జ్యోతి:ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు అందించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 86 వినతులను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## సుందరయ్య ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

**హసన్ పర్తి లో 40వ వర్ధంతి**



హసన్ పర్తి, మే-19(ప్రజాజ్యోతి):హసనపర్తి మండల కేంద్రంలో ఈరోజు మహానేత పుచ్చ సుందరయ్య 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి గాద ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, శ్రమజీవుల హక్కులు, భూసంస్కరణలు, సామాజిక సమానత్వం వంటి సుందరయ్య ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రజాస్వామిక విలువలను కాపాడేందుకు ఆయన జీవితాన్ని అంకితం చేశారన్నారు.కార్యక్రమంలో మండల కార్యదర్శి జి. రాములు, మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్, మంద సుచందర్, వేలు సుమన్, వేలు రజిత, నాంపల్లి మౌనిక, రవి, సుధాకర్, సమ్మయ్య, అనిఫా, తదితరులు పాల్గొన్నారు.

## నిద్రమత్తులో విద్యుత్ అధికారులు.. ప్రమాదం జరిగిందని తెలియగానే మేల్కొన్నారు

**ట్రాన్స్ఫార్మర్ ముందే పైకి లేపి ఉంటే నా లేగ దూడ బతికేది**

పర్వతగిరి,మే19(ప్రజాజ్యోతి): పర్వతగిరి మండలం నారాయణపురం గ్రామ పరిధిలోని కె.కె తండా బానోత్ రమేష్ కు చెందిన లేగ దూడ ఈనెల 17న విద్యుత్ఘాతంతో మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం బాధితురాలు బానోత్ వినోద మీడియాతో మాట్లాడుతూ శనివారం మధ్యాహ్న సమయంలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఆవు, లేక దూడ, మరొక కోడెను మేత కోసం వదిలానని, వాటి వెనకాలే నేను కూడా వెళ్ళానని, విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ పైకి ఉంటే నా లేగ దూడ బతికేదని, కిందికి ఉండడం వల్లనే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తగలడం వలన లేగ దూడ అక్కడికక్కడే మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. లేగ దూడ చనిపోయిన రోజు రాత్రి అప్పటికప్పుడు కొత్త వరలు తీసుకొచ్చి మరుసటి రోజు



(ఆదివారం) ఉదయాన్నే ట్రాన్స్ఫార్మర్ పైకి లేపి బిగించారని, ముందే ఏర్పాటు చేసుకున్నచో నా లేగ దూడ బతికేదని తెలిపారు. మా కుటుంబానికి జీవనోపాధిగా ఉన్న లేగ దూడ చనిపోవడం వలన రెండు రోజుల నుండి అన్నం తినకుండా బాధతో ఉంటున్నామని చెప్పారు. విద్యుత్తు అధికారులు స్పందించి, మా బాధను గుర్తించి 50 వేల విలువగల లేగ దూడకు నష్టపరిహారం ఇప్పించాలని బాధితురాలు బానోత్ వినోద కోరారు.

**విద్యుత్ ఏ.డి. ఈ తిరుపతి వివరణ:**ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ ఘాతంతో లేగ దూడ మృతి చెందినది వాస్తవమేనని, రైతు మొరము పోసుకొని లెవెల్ చేయడం ద్వారా ట్రాన్స్ఫార్మర్ కిందికి వచ్చిందని, ఇకముందు ఎలాంటి ప్రమాదం జరగకుండా ఎత్తుకు వరలు వేయించడం జరిగిందని తెలిపారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శనిగరపు రాజుకుమార్

ఎల్కతుర్తి మే 19 ( ప్రజా జ్యోతి): ఎల్కతుర్తి మండల కేంద్రంలో సోమవారం రోజున సిపిఐ పార్టీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ మండల కార్యదర్శిగా ఎల్కతుర్తి గ్రామానికి చెందిన శనిగరపు రాజుకుమార్, మండల ప్రధాన కార్యదర్శి గా గడ్డం రాజనర్సు, మంత్రి విజయ్, కోశాధికారి గా మరిపెల్లి తిరుమల 29 మంది కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనిగరపు రాజకుమార్ బాల సంఘము నుండి కమ్యూనిస్ట్ కార్యకర్త



నుండి పార్టీ నిర్ణయాలు తుచ తప్పకుండ పాటిస్తూ అంచె లంచెలుగా ఎదుగుతూ కార్యదర్శి గా ఎన్నిక కావడంతో మండల నాయకులు హర్షము వ్యక్తం చేశారు. రాజకుమార్ మాట్లాడుతూ. నామీద నమ్మకంతో నన్ను కార్యదర్శి గా ఎన్నుకునందుకు సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పేదవాడికి అండగా కాంగ్రెస్ పార్టీ నిలబడుతుంది

**కమలాపూర్ లో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ప్రణవ్**

**- స్కాంలకు అలవాటు పడ్డ పార్టీ బీఆర్ఎస్.- ఎమ్మెల్సీగా,విప్ గా ఉండి కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా పంచని వ్యక్తి కౌశిక్ రెడ్డి.- సన్న బియ్యం పథకంతో దేశవ్యాప్త గుర్తింపు.**

**- ఆదరణ చూసి ఓర్వలేక ఆరోపణలు..- కాంగ్రెస్ పాలనలో పేదలకు లబ్ధి,బీజేపి నాయకుడి ప్రశంస..**



ప్రజల్లో తమకు పెరుగుతున్న ఆదరణ చూసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఓర్వలేక పోతున్నాడని దాంట్లో భాగంగానే నిరాధారపు ఆరోపణలు చేసి మరోసారి సోషల్ మీడియాలో హైలెట్ కావాలని చూస్తున్నాడని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం కమలాపూర్ మండల పరిధిలోని ఉప్పల్,గూడూరు,భీంపెల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు.అనంతరం కమలాపూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. మండల పరిధిలోని 36 మంది లబ్దిదారులకు 14,45,000 విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ పదేళ్ళ బిఆర్ఎస్ పార్టీ అనేక స్కాములు చేస్తే ఏడాదిన్నరలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అవసరమయ్యే స్కీములను ప్రవేశపెట్టి ప్రజల ఆదరణ పొందిందని అన్నారు. కమలాపూర్ మండల కేంద్రములో త్వరలో 50 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు.కరీంనగర్ సాక్షిగా హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడారని రెండేళ్ళ ఎమ్మెల్సీగా,ప్రభుత్వ విప్ గా పనిచేసి కనీసం కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా పంచలేని అసమర్థుడు కౌశిక్ రెడ్డి అని మండిపడ్డారు.ఇటీవల కమలాపూర్ మండల కేంద్రంలో డబ్బులు డిమాండ్ చేసిందని పోలీస్ స్టేషన్ దాకా వెళ్లారని,ఏ పథకం చేపట్టిన ఆ పథకం స్కాం అంటున్న కౌశిక్ రెడ్డి ఆరోపణలు చేయడం తప్ప ఆధారాలు చూపించడం లేదని,పచ్చకామెర్లు వస్తే అంతా పచ్చగా కనబడుతున్నట్లు స్కామ్ లో మునిగితేలిన బిఆర్ఎస్ పార్టీకి స్కాములు అనే లోకం తప్ప మరేమీ కనబడడం లేదని అన్నారు.ఈ సందర్భంగా రెండేళ్లుగా ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పంచాడో రుజువు చేయాలని సవాల్ విసిరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇల్లు నియోజవర్గానికి 3500 ఇల్లు కేటాయించిందని అవి ప్రారంభ దశలో ఉన్నాయని ఆధారాలు కావాలంటే నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన గ్రామాల్లో పునాది వరకు నిర్మించారని వారికి లక్ష రూపాయల వరకు సహాయం కూడా అందిందని కావాలంటే ఆ గ్రామాలకు వెళ్లి చూడొచ్చని అన్నారు.రాబోయే రెండు మూడు నెలల్లో రెండవ దశ ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం అవుతాయని అన్నారు.ప్రతిపక్ష నాయకులే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రుణమాఫీ,బోనస్ ద్వారా ఏ విధంగా లబ్ధిపొందారో స్వయంగా తమ సంతోషాన్ని చెప్తున్నారని అన్నారు.పబ్లిసిటీ కోసం డ్రామాలు చేస్తూ తిరగడం తప్ప ప్రజలకు ఉపయోగపడే పని ఏరోజు చేయలేదని అంతగా రీల్స్ చేయాలనుకుంటే హైదరాబాదులో రీల్స్ చేసుకొని సోషల్ మీడియాలో పోస్ట్ చేసి లైకులు పొందాలని ఎద్దేవా చేశారు.ఇలాంటి చిల్లర మల్లర ఆరోపణలు మరొకసారి చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యూనిస్-రవీందర్,మార్కెట్ డైరెక్టర్లు,మండల స్థాయి నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్యుఐ మండల నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు**



**నర్సంపేట, ప్రజాజ్యోతి:**
ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు.కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం దగ్గర సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. **ఈసందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ** కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కులవ్యవస్థను నిరసించిన సుందరయ్య అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడని కొనియాడారు. సహచరులు పుచ్చలపల్లి సుందరయ్యను “కామ్రేడ్ పి.ఎస్.” అని పిలిచే వారని అన్నారు. సుందరయ్య మార్క్సిస్ట్ పార్టీ నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. సుందరయ్య భార్య కూడా సీపీఐ-ఎంలోని ముఖ్య నాయకురాలు. తెలంగాణ ప్రజల పోరాటం - దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు గొప్ప కమ్యూనిస్టు నాయకుడు అన్నారు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్లి ఆదర్శ కమ్యూనిస్ట్ పార్టీ నేతగా మన్నన్నలు పొందాడు. నిజాం పాలన కాలంలో సాగిన తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం ఒక ముఖ్యమైన ఘట్టం. ఆ పోరాటానికి నాయకత్వం వహించిన వాళ్ల లో ముఖ్యులు సుందరయ్య. ఆ పోరాటం చివరి దశలో 1948 నుండి 1952 వరకు సుందరయ్య అజ్ఞాతంలో గడిపాడు. భూస్వామి విధానాలకు వ్యతిరేకంగా జాగిరిదారులకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన కమ్యూనిస్టు ఉద్యమ నేత అని అన్నారు. ఆ పోరాటంలో 10 లక్షల ఎకరాలు పేదలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు పేదల ఆకలి తీర్చేందుకు అంబలి కేంద్రాలను ఏర్పాటు చేశారని అన్నారు. పేదల నిత్యవసర అవసరాలు తీర్చేందుకు పట్టణం నుండి తన సైకిల్ పై నిత్యవసర వస్తువులు తెచ్చి గ్రామంలో పేదలకు పంపిణీ చేసేవారు అన్నారు. పేదల కోసం ఆసుపత్రి ఏర్పాటు చేశారని, యువకుల కోసం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారన్నారు.1930 లోనే సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి కుల వివక్షత వ్యతిరేకంగా పోరాడారన్నారు, ప్రజల భాగస్వామ్యంతో బందరు కాల్వ పూడిక తీసి రైతులకు మేలు చేశారన్నారు. ఆనాడే కూలి సంఘం,కర్షక సంఘం, కార్మిక సంఘాలను స్థాపించారని గుర్తు చేశారు. చివరి శ్వాస వరకు అను నిత్యం పేదప్రజల కోసం పోరాడిన సుందరయ్య పోరాట స్ఫూర్తిని పునికిపుచ్చుకొని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి,పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కంది కొండ రాజు బేంబెలి మలహల్ రావు, కలకోట అనిల్, ఎండీ ఫరిదా, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి,రుద్రరపు లక్ష్మి నాయకులు జగన్నాధం కార్తీక్, గణిపాక ఇంద్ర,యాక లక్ష్మి, ఎల్లయ్య, సంతోష్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బుర్రకాయల గూడెం దాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాకురాలుపై దాడి

**-మహిళలను దూషించి దాడికి పాల్పడ్డ మాజీ ఎంపీటీసీ కుటుంబ సభ్యులు**

**-సెల్ ఫోన్ లు లాక్కొని వీరంగం-దాడిలో గాయపడ్డ నిర్వాహకురాలు**

**-జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలింపు -డయల్100 కు ఫోన్ చేసి పోలీసులకు ఫిర్యాదు**



**గణపురం ప్రజాజ్యోతి మే 19:**
గణపురం మండలంలోని బుర్రకాయల గూడెం ఐకెపి కొనుగోలు కేంద్రం నిర్వాహకురాలిపై అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కుటుంబ సభ్యులు దాడికి పాల్పడ్డారు. దాడిలో గాయపడ్డ ఆకుల రేణుకను వెంటనే 108 వాహనంలో జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలించారు. సంఘటన పూర్తి వివరాల్లోకి వెళితే ఈ నెల మొదటి వారంలో బుర్రకాయల గూడెం గ్రామంలో ఐకెపి, ఓడి ఎంఎస్ ల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. రెండు కొనుగోలు కేంద్రాలు పక్కపక్కనే ఉండడంతో ప్రారంభం నాటి నుండి ఇరువర్గాల మధ్య గొడవ జరుగుతుంది. ఈ క్రమంలో ఐకెపి కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళలు పోలీసులకు గతంలో ఫిర్యాదు కూడా చేశారు. తాజాగా సోమవారం ఉదయం ఓడిఎంఎస్ కొనుగోలు కేంద్రంలో కాంటాలు నడుస్తున్న సమయంలో ఐకెపి కొనుగోలు కేంద్రం మహిళా నిర్వాహకులు కాంట వేస్తున్న హమాలీల వద్దకు వెళ్లి తమ కొనుగోలు కేంద్రంలో ధాన్యం తేమశాతం వచ్చిందని కాంటాలు వేయాలని హమాలీలకు చెప్పగా వారు మధ్యాహ్నం భోజనం అనంతరం సాయంత్రం వచ్చి కాంటాలు వేస్తామని మహిళా నిర్వాహకులకు చెప్పారు. ఈ విషయమై తమ కొనుగోలు కేంద్రంలోకి ఎందుకు వచ్చారనే అక్కసుతో మాజీ ఎంపీటీసీ కుటుంబ సభ్యులు ఐకెపి కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న మహిళల వద్దకు వెళ్లి దూషణలకు దిగి దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఆకుల రేణుక తలకు ఒంటిపై పలుచోట్ల గాయాలయ్యాయి. వెంటనే సహచర మహిళ నిర్వాహకులు 108 వాహనంలో భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలించారు. రేణుక ను కర్రల తో కొట్టడం వల్ల వీపు భాగంలో పలుచోట్ల గాయాలయ్యాయి. తమపై కావాలనే కక్ష కట్టి గత వారం రోజులుగా దూషిస్తూ దాడులకు దిగుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడి సంఘటన మొత్తం రైతుల సమక్షంలోనే జరిగిందని వారన్నారు. తమపై అకారణంగా దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఐకెపి నిర్వాహక మహిళలు డిమాండ్ చేశారు.

## ఖబర్దార్ బిఆర్ఎస్ నాయకులారా మంత్రి సురేఖని ట్రోల్ చేసి మాట్లాడితే బట్టలూడదీసి కొడతాం



**వరంగల్ తూర్పు మే 19 ప్రజాజ్యోతి:**
గత కొన్ని రోజులుగా తెలంగాణ దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ మాట్లాడిన కొన్ని వీడియోలను ఎడిట్ చేసి ట్రోల్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయం పై కాంగ్రెస్ పార్టీ వరంగల్ తూర్పు %బా.జ% సెల్ అధ్యక్షుడు రేణుకుంట్ల శివకుమార్ మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి మంత్రి కొండా సురేఖ గత 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం లో మంత్రులు చేసిన అవినీతి నీ ప్రజలకు వివరిస్తున్న క్రమంలో మంత్రి మాట్లాడినటువంటి వీడియోలను ఎడిట్ చేసి ట్రోల్ చేస్తున్న సిగ్గుమాలిన పేయిడ్ బిఆర్ఎస్ సోషల్ మీడియ ను హెచ్చరిస్తున్నాం మంత్రి పై ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తే వూరుకునేది లేదు . కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మరియు కొండా అభిమానుల ఆగ్రహానికి గురికాక తప్పదు . ఇలాంటి చర్యలు ఎవరు చేసినా నడిరోడ్డు పై బట్టలు ఊడదీసి కొడతామని హెచ్చరిస్తున్నాం. అని అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ కలెక్టరేట్ మే 19(ప్రజా జ్యోతి) :**
జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యల పై అర్జీదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి వారి సమస్యల పై దరఖాస్తులు సమర్పించారు. జిల్లా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. పరిష్కరించలేని దరఖాస్తులను అందుకు కారణాలను దరఖాస్తు దారునికి తెలియ పరచాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారుల సూచించారు.ప్రజావాణి లో వివిధ శాఖల వారీగా 128 దరఖాస్తులు స్వీకరించగా, అందులో రెవెన్యూ సమస్యలపై 54, పిడి హౌసింగ్ మున్సిపాలిటీ-7, దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు సంబంధించిన 46 దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, త్రాగునీటి సమస్య తదితర అంశాలపై జిల్లా యంత్రాంగం నిబద్ధతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ డి సి ఓ నీరజ డిపిఓ కల్పన వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజా సంఘాల నాయకులు

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**ములుగు జిల్లా పాపయ్య పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బోడ రాములు కుమార్తె ఎస్తేరు రవితేజ వివాహం సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. నూతన వధూవరులను వివిధ ప్రజా సంఘాల నాయకులు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు ఇరుగు పైడి మాదిగ, ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యాం మాదిగ, తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ,కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొచ్చు సమ్మయ్య,నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నక్క రాజు, డివైఎఫ్ఐ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు కలువల రవీందర్,కుర్రి దినాకర్, భద్రయ్య,రత్న దామోదర్, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయండి


**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ కలెక్టరేట్ మే 19(ప్రజా జ్యోతి):**
దుగ్గొండి మండలం రేకంపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదఅన్నారు. సోమవారం దుగ్గొండి మండలంలోని రేకంపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ఇండ్లు నిర్మించుకుంటున్న రంపిసా అశ్వినీ, రంపిసా కళావతి లతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. లబ్ధిదారుల ఖాతాలో బేస్మెంట్కు లక్ష, రూఫ్ లెవల్ బిల్లు మొత్తం 2 లక్షలు రూపాయలు జమచేయడం జరిగిందని, నిర్మాణం పూర్తి కాగానే మిగతా రూ 3 లక్షలు జమ చేస్తామని కలెక్టర్ అన్నారు. ఎటువంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం నుండి నేరుగా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ అయినందుకు లబ్ధిదారులుసంతోషం వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్, ఎంపిడిఓ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడి

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామంలో సోమవారం ఎస్సై జక్కుల సతీష్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నల్లగుంట గ్రామానికి చెందిన పోరిక రాధకు సంబంధించిన 100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కాగా రాధపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వెంకటాపూర్ మండలంలో ఎవరైనా గుడుంబా తయారీకి పాల్పడినా, విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడుంబా తయారు చేసి తమ పరిసర గ్రామాల పేద కుటుంబాల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని సూచించారు. జీవనోపాధి పొందేందుకు అనేక మార్గాలు ఉంటాయని హితవు పలికారు. ఈ దాడిలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# ముదిరాజ్ సింహగర్జన సభను విజయవంతం చేయాలి

**- మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
మెపా ఆధ్వర్యంలో ఈనెల 25న నిర్వహించనున్న ముదిరాజ్ సింహ?గర్జన సభను విజయవంతం చేయాలని మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ముదిరాజ్ సింహ?గర్జన చైతన్య ర్యాలీలో భాగంగా ములుగుజిల్లా వెంకటాపూర్ మండలంలోని రామప్పలో మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ సారథ్యంలో 800 ఏండ్ల చరిత్ర కలిగిన రామప్ప చెరువు కట్టపై ముదిరాజ్ సింహగర్జన చైతన్య ర్యాలీ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వెంకటాపూర్ మండల కేంద్రంలోని వైకుంఠ దర్శిని హోటల్ లో ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా నాయకులు మాట్లాడుతూ.. ముదిరాజ్ ల చిరకాల కోరిక అయిన ముదిరాజ్ కులస్తులను బిసి-డి రిజర్వేషన్ నుండి బిసి- ఏ కు తక్షణమే ప్రభుత్వం అమలు చేయాలని,18 ఏండ్లు నిండిన మత్స్యకారులను విస్తీర్ణంతో సంబంధం లేకుండా సభ్యత్వం కల్పించాలని కోరారు. ప్రతి సంవత్సరం ముదిరాజ్ కార్పొరేషన్ కు 1000 కోట్ల నిధులు అమలు చేయాలని,పెండింగ్ లో ఉన్న ఇన్సూరెన్స్ ను తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా రిలీజ్ చేయాలని ప్రతి జిల్లాకు ముదిరాజులకు హాస్టల్స్ నిర్మించాలని,ప్రతి సొసైటీకి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈనెల 25న ములుగు వెంకటాపూర్ మండలకేంద్రంలో జరగబోయే ముదిరాజుల సింహగర్జన ర్యాలీ సభకు స్వచ్ఛందంగా ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో ముదిరాజ్ కులస్తులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో




రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీస రమేష్ ముది రాజ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు బై అశోక్ ముదిరాజ్, కోశాధికారి మధుసూదన్ ముదిరాజ్,సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు మల్లిక్, బుల్లెట్ వెంకన్న,ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు బొల్లి దేవేందర్ ముదిరాజ్, ఈర్ల వెంకన్న ముదిరాజ్, వీరన్న ముదిరాజ్,కట్ల సమ్మయ్య ముదిరాజ్,జిల్లా లో ఉన్న ముదిరాజు సొసైటీ చైర్మన్లు,వెంకటాపూర్ మండలంలోని వివిధ గ్రామాల నుండి సొసైటీ సభ్యులు,ముదిరాజ్ పెద్ద మనుషులు సొసైటీసభ్యులు మంద వీరమల్లు,అన్న బోయిన సారంగం,అన్న బోయిన దేవేందర్,మంద తిరుపతి,మంద బిక్షపతి, రెడ్డి మహేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు,బొమ్మెడ సాగర్,యాట ఊదలు,రెడ్డి తిరుపతి,సాద సంపత్, బరిగాలనిపల్లి నుండి ప్రాణబోయిన నారాయణ స్వామి,రాకేష్,సాదు శ్రీకాంత్,కేశవపూర్ నుండి మేకల రవీందర్,నూనె రవి,అడవిరంగాపూర్ నుండి తీగల వీరన్న,లక్ష్మీ దేవిపేట నుండి సాదు శంకర్,గాజపోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ప్రణవ్

**- పేదవాళ్ళను ఆదుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది.**

**- ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కౌశిక్ రెడ్డికి సవాల్ విసిరిన ప్రణవ్.**

**- ఆరోపణలు కాదు దమ్ముంటే రుజువు చేయి.**

**- సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక చిల్లర ఆరోపణలు..**



**జమ్మికుంట, మే19( ప్రజాజ్యోతి ):**
ఇందిరమ్మ ఇళ్ల విషయంలో హుజురాబాద్ నియోజకవర్గంలో ఏ వ్యక్తి డబ్బులు తీసుకున్నాడో నిరూపించాలని,చిల్లర ఆరోపణలు చేయడం కాదు దమ్ముంటే రుజువు చేయాలని సవాల్ విసిరారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. సోమవారం నాడు హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 22,48,500 విలువ చేసే 57 మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా తాము పని చేస్తున్నామని,దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న పనులను పరిష్కరిస్తూ ముందుకు తీసుకువెళ్తున్నామని అన్నారు. అభివృద్ధి సంక్షేమంపై మేము దృష్టి పెడుతుంటే పచ్చ కామెర్ల ఉన్నోనినికి లోకమంతా పచ్చగా కనపడ్డట్టు రీల్ స్టార్ కౌశిక్ రెడ్డి కరీంనగర్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మరో డ్రామాకు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కాంలలో బీఆర్ఎస్ పార్టీ ఆరితేరిందని ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనేక స్కాం లు చేశారని,ఇప్పుడు అలాంటి స్కాం లకు తావు లేకుండా ప్రజలకు ఉపయోగపడే స్కీం లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రజాదరణ పొందుతుంటే అది చూసి ఓర్వలేని కౌశిక్ రెడ్డి చిల్లర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో చెప్పినట్టుగా స్కాం ఎక్కడ జరిగిందో చూపెట్టాలని,కౌశిక్ రెడ్డి లాగా కమలాపూర్ మండలం గుండేడ్ గ్రామంలో గ్రానైట్ వ్యాపారి దగ్గర స్కాం చేసి డబ్బులు తీసుకున్నట్లు కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ,నియోజకవర్గంలో కొత్తగా 2వేల కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని,రెండేళ్లు ఎమ్మెల్సీ,విప్ గా ఉండి కనీసం కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఒక్కటి అయినా లబ్దిదారులకు పంచావా అని ప్రశ్నించారు? మొదటి విడతలో 3500 మంది లబ్దిదారులకు రాజకీయాలకు అతీతంగా ఇళ్లు కేటాయించామని,ఈ సందర్భంగా ఇళ్ల ఎంపిక విషయంలో పారదర్శకత పాటించామని,నియోజకవర్గంలో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినట్టు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా వారికి ఇందిరమ్మ ఇళ్లు అల్లాట్మెంట్ కూడా నిలిపివేస్తామని హెచ్చరించారు. రాబోయే రెండు,మూడు నెలల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు కూడా ప్రారంభం అవుతాయని అన్నారు. గుంట భూమి లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో చోటు కల్పిస్తామని ఇప్పటికే సంబంధిత మంత్రులకు పూర్తి వివరాలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాలు,యూత్ కాంగ్రెస్, సేవాదళ్,సోషల్ మీడియా,సీనియర్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.